PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 13 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 11 జనవరి 2025

## కెసిఆర్‌తో కెటిఆర్ భేటీ




2లో

## సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి







- కాలుష్య కారక వాహనాలకు అవుటర్ రింగ్‌రోడ్‌కు
స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు
-వారు క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుందుకు చర్యలు
- విద్యార్థులకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచాం
- సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

# చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మీద ఎలా ఉండాలో తెలియటం లేదు

**హైదరాబాద్,10(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్రమండలా నికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్య కారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వ యం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పా టు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకు నేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పా టు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి వివరాలు 2లో

# రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

● తెలంగాణకు రూ.3,637 , ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు



**న్యూఢిల్లీ,10(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చసేసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ.1,73,030 కోట్లు వివరాలు 2లో

# హరీష్ అరెస్ట్ విషయంలో హైకోర్టు ఆదేశం

- మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు



**హైదరాబాద్,జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును అరెస్టు చేయ వద్దన్న మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ను పొడిగించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి గాదగోని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసుపై తాజాగా హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని చక్రధర్ గౌడ్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు హరీశ్‌రావును అరెస్టు చేయవద్దనే ఉత్తర్వులను పొడిగించింది. హరీశ్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని, తనపై బెదిరింపులకు పాల్పడ్డారని గత నెల 1వ తేదీన సిద్దిపేటకు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ నేత గాదగోని చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని హరీశ్‌రావు అప్పట్లో హైకోర్టును ఆశ్రయించారు. హరీశ్‌రావు పిటిషన్‌పై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఆయన్ను అరెస్టు చేయరాదని పోలీసులను ఆదేశించింది. హరీశ్ రావుపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోరాదని కూడా పంజాగుట్ట పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. హరీశ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీచేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆయనను ఆదేశించింది.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

- ఫార్ములా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు
- 700 కోట్లు ఎ క్కడ లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు




**కరీంనగర్,10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం వివరాలు 2లో



# నేటి నుంచి సంక్రాంతి సెలవులు

- మళ్లీ 18వ తేదీన తెరుచుకోనున్న బడి తలుపులు

**హైదరాబాద్,జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో సంక్రాంతి పండుగ హడావుడి మొదలైంది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఎందుకంటే రేపట్నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు కాబట్టి. స్కూల్ విద్యార్థులు వివరాలు 2లో

# ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి అభ్యర్థుల ప్రకటన

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి
- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య
- మరో అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిల పేర్లు వెల్లడి



**హైదరాబాద్,జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును బీజేపీ ఖరారు చేసింది. నిజామాబాద్ -అదిలాబాద్- కరీంనగర్- మెదక్-టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ్య పేరును వివరాలు 2లో

# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం

● వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం ● యాదాద్రి, భద్రాద్రి, ధర్మపురిల్లో ఉత్తర ద్వారదర్శనం

**హైదరాబాద్,10(పిసిడబ్ల్యూ న్యూస్):** వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి నుంచి పలు వైష్ణవాలయాలకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఆలయాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున భక్తులు లక్షలాదిగా వైష్ణవాలయాలకు తరలివస్తారు. తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు.భద్రాచలంలో సరిగ్గా ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి సేవలో తరించేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. యాదగిరిగుట్టలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. ఇవాళ స్వామివారికి గరుడ సేవోత్సవం, తిరువీధి సేవ నిర్వహించనున్నారు. ధర్మపురి నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.గోదావరిలో స్నానాలు ఆచరించిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు. జంటనగరాల్లో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్



వెంకటేశ్వరాలయాలు, బంజారాహిల్స్ వేంకటేశ్వరాలయం, చిక్కడపల్లి, పెద్దమ్మగుడి, నానాక్‌రామ్ గూడ, ఓల్డ్ సిటీ రంగనాథ స్వామి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు చేసారు. వేకవ జామునుంచే ఆలయాలను దర్శించుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. చిలుకూరు ఆలయానికి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# రూ.168 కోట్లతో నేతన్నలకు అభయహస్తం పథకం

**హైదరాబాద్,10(పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలోని చేనేత, మరమగ్గాల కార్మికుల సంక్షేమం, వారి సమగ్ర అభివృద్ధి కోసం రూ.168 కోట్లతో చేనేత అభయహస్త పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుందని వ్యవసాయం, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదొక నిదర్శనమని ఆయన అన్నారు.ఈ పథకం ద్వారా తెలంగాణ నేతన్న పొదుపు (పొదుపు నిధి), తెలంగాణ నేతన్న భద్రత (నేతన్న భీమా), తెలంగాణ నేతన్నకు భరోసాలు అమలు చేయడం జరుగుతుందని, నేతన్న పొదుపు కోసం బడ్జెట్ ద్వారా రూ.115 కోట్లు, నేతన్న భద్రత కోసం రూ. 9 కోట్లు, నేతన్న భరోసా పథకానికి రూ. 44 కోట్లు కేటాయింపులు జరిపినట్లు మంత్రి వివరించారు. వివరాలు 2లో

## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్ తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

## నేటి నుంచి సంక్రాంతి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పాఠశాలలకు వెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. 18వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఇక జూనియర్ కాలేజీలకు జనవరి 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించారు. 17న పునఃప్రారంభం కానున్నాయి. సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా తరగతులు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలను హెచ్చరించింది. ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి అభ్యర్థుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. అలాగే వరంగల్- ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిని కాషాయం పార్టీ ప్రకటించింది. అన్ని ప్రధాన పార్టీల కంటే ముందే తమ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ప్రచారంలోనూ దూకుడు పెంచేలా కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించడంతో ఎమ్మెల్సీ ఎన్నికలపైనా ప్రస్తుతం ఫోకస్ పెట్టింది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేస్తోంది. ఈ మూడు స్థానాలను సైతం కైవసం చేసుకునే దిశగా పావులు కదుపుతోంది.

## కెసిఆర్‌తో కెటిఆర్ భేటీ



**హైదరాబాద్,జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫార్ములా- ఈ కార్ రేస్ కేసు నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ భేటీ అయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం కెటిఆర్‌తోపాటు మాజీ మంత్రి హరీష్‌రావు, బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, పాడి కౌశిక్ రెడ్డిలు కెసిఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన ఎసిబి విచారణకు సంబంధించిన పలు అంశాలను కెసిఆర్ దృష్టికి కెసిఆర్ తీసుకువెళ్లారు. ఎసిబి విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలు, తాను చెప్పిన సమాధానాలను వివరించారు. అలాగే ఈనెల 16వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్(ఇడి) విచారణకు హాజరుకావాల్సి ఉందని కెసిఆర్‌కు కెటిఆర్ తెలిపారు. దీంతో ఈనెల 16న ఇడి విచారణను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై కెటిఆర్‌కు అధినేత దిశానిర్దేశం చేశారు. దాదాపు గంటన్న రపాటు జరిగిన సమావేశంలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు, కేసులతోపాటు పార్టీ పరంగా తీసుకోవాల్సిన అంశాలపైనా నేతలకు కెసిఆర్ సూచనలు చేశారు.

**1+6 ఆఫర్ సీఎం వ్యవస్థను ఎప్పుడూ చూడలేదేమో : కెటిఆర్ సెటైర్లు**

తెలంగాణలో ఒక ముఖ్యమంత్రిని ఎన్నుకుంటే.. ఇంకో అర డజన్ మంది ఫ్రీగా వచ్చారని, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. 1౦6 ఆఫర్ సీఎం వ్యవస్థని స్వతంత్ర భారత చరిత్రలో ఎప్పుడు చూడలేదేమో అని కెటిఆర్ ఎక్స్ వేదికగా సెటైర్లు వేశారు. వికారాబాద్ సిఎం తిరుపతి రెడ్డికి ఇవే నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని విమర్శించారు. ప్రజా పాలన కాబట్టి ప్రజలకి మీ అనుముల సిఎంలలో ఎవరు కావాలో ఎంచుకునే అవకాశం ఇవ్వాలని కోరుకుంటునని అన్నారు. సిఎం ఎంపిక కోసం ఐవీఆర్ఎస్ పద్ధతి పెడితే బాగుంటుందేమో చూడండి అని రేవంత్ రెడ్డికి ఒక చిన్న విన్నపం చేస్తున్నట్లు కెటిఆర్ సూచించారు.

## చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మిద ఎలా ఉండాలో తెలియటం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తు న్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్ట్‌ను అనుసంధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్‌తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చు.. తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని వివరించారు. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవారంగం మాత్రమే ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నామని అన్నారు. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

# 26 నుంచి రైతు భరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'

- సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా
- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్,జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ప్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

## సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి

- ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని హైకోర్టు ఆదేశం
- గేమ్‌ఛేంజర్‌కు ప్రత్యేక అనుమతులపై విచారణ 24కు వాయిదా



**హైదరాబాద్,జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇకపై బెన్‌ఫిట్‌షోల కు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్‌ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధారత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. దీనిపై విచారణను శుక్రవారానికి వాయిదా వేసిన కోర్టు.. నేటి విచారణలో ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 24కు హైకోర్టు వాయిదా వేసింది.

## రూ.168 కోట్లతో నేతన్నలకు అభయహస్తం పథకం

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణ నేతన్న పొదుపు (పొదుపు నిధి) ద్వారా చేనేత కార్మికులు తమ వాటాగా 8 శాతం పొదుపు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 16 శాతం వాటా జమ చేస్తుందని, దీని ద్వారా దాదాపు 38,000 మంది చేనేత కార్మికులు లబ్ధిపొందే అవకాశం ఉందన్నారు. అదే పవర్ లూమ్ కార్మికులైతే వారు 8 శాతం పొదుపు చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం 8 శాతం వాటా జమ చేస్తుందని, దీని ద్వారా దాదాపు 15వేల మంది పవర్ లూమ్ కార్మికులు లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు.తెలంగాణ నేతన్న భద్రత (నేతన్న భీమా) ద్వారా చేనేత, పవర్ లూమ్ కార్మికులు, అనుబంధ కార్మికులందరికీ జీవిత భీమా వర్తిస్తుందని, నమోదు చేసుకున్న కార్మికులు ఏ కారణంతోనైనా మరణిస్తే, మరణించిన కుటుంబం నామినీకి రూ.5 లక్షల భీమా లబ్ది చేకూరుతుందని తెలిపారు.తెలంగాణ నేతన్నకు భరోసా ద్వారా చేనేత కార్మికులు తెలంగాణ మార్క్ లేబుల్‌ను ఉపయోగించి తయారుచేసిన తెలంగాణ వస్త్ర ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు, వేతన మద్దతు అందించే విధంగా పని ఆధారంగా ఒక సంవత్సరానికి ఒక్కొక్క చేనేత కార్మికునికి రూ.18వేల వరకు, అనుబంధ కార్మికునికి రూ.6వేల వరకు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.ప్రజాప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే చేనేత రంగానికి రూ.874 కోట్లు విడుదల చేశామన్నారు. అందులో గత ప్రభుత్వం బకాయిగా ఉంచినవే రూ.465 కోట్లు ఉన్నాయని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. అలాగే నేతన్నలకు నిరంతరం పనికల్పించాలనే ఉద్ధేశంతో అన్నీ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలు తప్పని సరిగా తమకు కావలిసిన వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేసేవిధంగా ప్రభుత్వం జీవో నెం.1 తేది: 11.03.2024 తీసుకువచ్చామన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పథకం కూడా అమలుచేస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో నూలు డిపో ఏర్పాటు చేశామని, నేతన్నలకు చేయూత క్రింద చేనేత కార్మికులకు రూ.290.09 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు.రూ. 22.25 కోట్ల నిధులతో నేతన్న భీమా, పావలావడ్డీ పథకం కింద 60 చేనేత సహకార సంఘాలకు రూ.1.09 కోట్లు, మరమగ్గ కార్మికులకు 10శాతం నూలు సబ్సీడీ పథకం కింద 2018 నుంచి 2022 వరకు ఉన్న అన్ని బకాయిలు రూ 37.49 కోట్లు ఈ ఏడాదిలోనే విడుదల చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తుచేశారు.

# జిల్లా స్థాయిలో అత్యున్నత పురస్కారాలు అందుకుని జాతీయ స్థాయికి ఎదిగిన వై. సాయి శోభిత్

- ఓరియంట్ సిమెంట్ డిఏవి పాఠశాలలో చదువుతు వెలుగులోకి వచ్చిన మరో ఆణిముత్యం







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** పిట్ట కొంచెం కూతగనం అనే సామెత ఊరికే రాలేదు. మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం పవర్ ప్లాంట్ లో ఉన్నత స్థాయి ఉద్యోగంలో ఉన్న భూపతి తనయుడే సాయి శోభిత్. ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలోని కార్మల్ గిరి పాఠశాలలో విద్య నభ్యసిస్తూ చదువులోనే కాకుండా ఆటల పోటీలలో కూడా అంచలంచలుగా ఎదుగుతూ జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి దాటి జాతీయస్థాయిలోకి ప్రవేశించాడు. ప్రస్తుతం కొనసాగుతున్న డి ఏ వి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వై. సాయి శోభిత్ కు శిరీష భూపత్ తల్లిదండ్రుల ప్రోత్సాహం డి ఏవి పాఠశాల ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు పాఠశాల ప్రిన్సిపల్ దీవెనలు ఉన్నత స్థాయికి ఎదిగేలా చేశాయి. దేవాపూర్ లోని డి ఏవి పాఠశాలలో ప్రతిభావంతుడైన మాస్టర్ వై. సాయి శోభిత్ యొక్క 530 సైన్స్ ప్రాజెక్టులలోవిన్నూత ప్రాజెక్ట్ ప్రతిష్టాత్మకమైన దక్షిణ భారత సైన్స్ ఫైయిర్ ఎంపికైందని అందరూ సంతోషించారు. రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2024- 25 సంవత్సరానికి గాను మొత్తం 400 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులలో డి ఏవి పాఠశాల నుండి 3 విశేషమైన ప్రాజెక్టులు జిల్లాస్థాయిలో అత్యున్నత పురస్కారాలు సాధించి 7 తేదీ నుండి మహబూబ్ నగర్ లోని జడ్చర్ల లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికయ్యారు. జనవరి 9 2025 వరకు వీటిలోని ప్రాజెక్టు జాతీయ స్థాయికి మరింత షార్ట్ లిస్టులో సాయి శోభిత్ చేరుకున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్ జనవరి20 తేదీ 2025న పుదుచ్చేరిలో జరగాల్సి ఉంది. సాయి శోభిత్ కనబరుస్తున్న ప్రతిభ విద్యార్థుల సృజనాత్మకత కృషి వారి అంకితభావానికి నిదర్శనం. ఇంత చిన్న వయసులోనే ఎంతో స్థాయికి ఎదుగుతున్న సాయి శోభిత్ కి ను అందరూ అభినందిస్తున్నారు. పాఠశాల యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది మరెన్నో ఈవెంట్లకు ఎదగాలని జన్మనిచ్చిన తల్లిదండ్రుల పేరు, విద్య నేర్పిన గురువుల పేరు, ప్రోత్సహిస్తున్న ఓరియంట్ సిమెంట్ కర్మాగారం అధికారుల దీవెనలు, తోటి విద్యార్థుల ప్రోత్సాహం ఎల్లప్పుడూ నీ వెంటే ఉంటాయి రాబోయే ఈవెంట్ కు అందరూ శుభాకాంక్షలు తెలియపరుస్తున్నారు.

# తల్లి ప్రేమను చాటుకున్న గోమాత

- తన పిల్లలు కాకపోయినా మూడు దూడలకు పాలిచ్చిన ఆవు
- తొర్రూర్ గోశాలలో పిసిడబ్ల్యూ కెమెరాకు చిక్కిన దృశ్యం





**తొర్రూరు ప్రతినిధి, జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లి ప్రేమ ఎంతో గొప్పదని చాటి చెబుతారు. తల్లి పిల్లలకు జన్మనిచ్చిన అనంతరం పిల్లల ఎదుగుదల కొరకు తల్లిపాలు ఇస్తూ ఉంటారు. అలాగే కొందరు తనకు పుట్టిన బిడ్డలకు పాలు ఇవ్వకుండా తన సౌందర్యం కోల్పోతుందనే ఉద్దేశంతో కొందరు తల్లులు వారి పిల్లలకు పోత పాలు పట్టిస్తారు?. తల్లి లేని పిల్లలు ఎవరైనా ఉంటే పాపం అని ఆ పిల్లలకు పాలిచ్చే తల్లులు మాత్రం ఉండరు?. తన పిల్లవాడికి పాలు ఇచ్చే సమయంలో ఇతర పిల్లలు ఎవరైనా కనిపిస్తే చీదరించుకుంటారు?. కానీ ఇక్కడ చూడండి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని గోశాలలో ఒక గోమాత తమ పిల్లలు కాకపోయినప్పటికీ నిదానంగా పాలిస్తూ ఉంది. మూగజీవాలను మనం ఎన్నిటినో చూశాం. పులి పిల్లలకు శునకం పాలు ఇచ్చింది, మేక కుక్క పిల్లలకు పాలు ఇచ్చే దృశ్యం, ఇలా ఎన్నో మనకు గ్రామాలలో, రహదారుల వెంట కనిపిస్తూ ఉంటాయి. వాటిలో కూడా ద్వేషాలు లేకపోలేదు. గోశాలలో వైద్యుడు గోవులకు వ్యాక్సిన్ ఇస్తున్న సమయంలో అందరూ చూస్తుండగానే తన సంతానం కాకపోయినా నిటారుగా నిలబడి పాలిస్తుంది ఈ గోమాత. జై గోమాత అనుకున్న వారికి ఆరోజు అన్ని పనులు అవుతాయని పెద్దలు చెప్తుంటారు. పెద్దల మాట సద్దన్న మూట మనము జై గోమాత అనండి గోవులను ఆదరించండి.

# పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలోనే వ్యభిచారం, గంజాయి సెంటర్లకు కేంద్రాలుగా మారుతున్న స్థావరాలు?

**తొర్రూరు ప్రతినిధి, జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** గంజాయి అంటే గత కొన్ని సంవత్సరాల క్రితం గిరిజనులు, వయోవృద్ధులు సందర్భాలను బట్టి గంజాయిని ఉపయోగించుకునేవారు. గత నాలుగు, ఐదు సంవత్సరాల నుండి గంజాయి వాడకం విపరీతంగా పెరిగిపోయి అరుదుగా పట్టణ ప్రాంతాలలోనే రహస్య స్థావరాలలో దొరికేది. కొందరు ఆకతాయిలు గంజాయిని సేవించి అక్కడక్కడ పోలీస్ తనిఖీలలో దొరుకుతుండేవారు?. అదే గంజాయి ఎక్కడపడితే అక్కడ దొరుకుతూ పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. కొన్ని ప్రాంతాలలో పాఠశాల విద్యార్థులు కూడా అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు?. గతంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో కూడా పోలీసు, ఎక్సైజ్ తనకీలలో పట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. తోరూర్ పట్టణంలోని పట్టణ శివార్లలో గంజాయి కేకలు వినిపిస్తూనే ఉన్నాయని గతంలో పోలీసుల దృష్టికి కూడా స్థానికులు తీసుకుపోయిన సందర్భాలు లేకపోలేదు. తొర్రూర్ పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో గంజాయి స్థావరాలతో పాటు వ్యభిచార కేంద్రాలు కూడా కొనసాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసులు ఆ స్థావరాలను పసిగట్టి కంప చెట్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు ఎవరూ కూడా తిరగని స్థావరాన్ని ఎంచుకొని ఏదేచ్ఛ గా పట్ట పగలే వారి పనులు కొనసాగిస్తున్నారు?.

# మెట్టు రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి: జనవరి 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరిపై ఆ వైకుంఠవాసుడి దివ్యాశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ శుక్రవారం కాజీపేట మడికొండ శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సహిత శ్రీ సీతా రామచంద్ర, అనంత పద్మ స్వామి వార్లను దర్శించుకొని దేవాలయాలలో ప్రతేక్య పూజలు అభిషేకాధి కార్యక్రమాలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజ్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామీరెడ్డి తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, చైర్మన్ ను వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్ కు అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలను అందజేసి ఆశీర్వచనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్టుగుట ఆలయ చైర్మన్ శ్రీ పైడిపాల రఘు చందర్, డైరెక్టర్లు, ఆలయ ఈవో శేషభారతి, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**బయ్యారం,జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటేనే సమాజాభివృద్ధికి దోహద పడుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గంధంపల్లి పంచాయతీ పరిధిలో వెనిగళ్ళ జగ్గయ్య ఫంక్షన్ హాలు లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఒక్కరోజు హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మల్టీ స్పెషాలిటీ డాక్టర్ లు బాలునాయక్,హేమంత్, ఫయాజ్,ప్రతీప్ రెడ్డి, ఆద్వర్యంలో మెగా హెల్త్ క్యాంపులో వైద్యుల చేత ఎమ్మెల్యే, గ్రామ ప్రజలు తమ ఆరోగ్య పరీక్షలను పరీక్షించుకున్నారు. వ్యాధి బాధితులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని కళ్యాణ లక్ష్మి చెక్కులను బాధితులకు అందజేశారు. అదేవిధంగా గంధంపల్లి పంచాయతీ కి చెందిన ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.విజయ,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,సీతారాం రెడ్డి,సుధాకర్ రెడ్డి,వెంకటపతి,నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రయ్య, రాంబాబు,వడ్లమూడి సురేష్, నాయకురాలు గుర్రం అన్నపూర్ణ ,హెల్త్ క్యాంపు ల్యాబ్ టెక్నీషియన్ లు నవదీప్,సాయి, స్టాఫ్ నర్సులు కృష్ణ వేణి,సంధ్య,నరేష్,అఖిల నరేష్,కరిష్మా,తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద వంగర, తొర్రూర్ మండలాల్లో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, పాఠశాలలో, కళాశాలలో ఆకస్మిక తనిఖీ



**తొర్రూరు ప్రతినిధి, జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలోని పెద్ద వంగర, తొర్రూరు మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు) ప్రభుత్వ బాలికల ఉన్నత సాంఘిక సంక్షేమ శాఖ (బాలికలు ) వసతి గృహం, కాలేజ్ , మహాత్మ జ్యోతిరావు పూలే టిబిసి డబ్ల్యూ ఆర్, స్కూల్ (బాయ్స్) లలో ఆకస్మికంగా తనిఖీ చేశారు వసతి గృహాలు , కాలేజిలు పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను, స్టడీ రూమ్, స్టాక్ రిజిస్టర్, విద్యార్థులు, ఉపాధ్యాయుల, హాజరు పట్టికలను సందర్శించి తనిఖీ చేశారు, ప్రభుత్వ మెనూ ప్రకారం ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ లను రుచికరంగా ఏర్పాటు చేయాలని సూచించారు,వంటలు సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు,నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని తెలిపారు,జిల్లాలోని ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు, విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరిచే విధంగా విద్యా బోధనలు అందించాలని సూచించారు,తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన వంటకం అందించడం జరుగుతుందని, పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని, వసతి గృహాలు పాఠశాలల పరిసరాల్లో సానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలని, పాఠశాలు, వసతి గృహాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపల్స్ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం పిల్లల కు ఆహారం అందించాలని, నిత్యం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థులను గమనిస్తూ ఉండాలని సూచించారు, సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



# శ్రీ వివేకానంద పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు







**ములుగు ప్రతినిధి, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన స్కూల్ యాజమాన్యం ఈ ముగ్గుల పోటీల్లో స్కూలు విద్యార్థులు పాల్గొని సంక్రాంతి ప్రత్యేకతలను తెలిపే విధంగా ముగ్గులను వేసి తెలుగు వారు జరుపుకునే ఈ పండగ సంస్కృతిని తెలిపే విధంగా ముగ్గులు వేయడం పలువురిని ఆశ్చర్యపరిచాయి విద్యార్థుల ప్రతిభను గుర్తించి స్కూల్ యజమాన్యం వారికి బహుమతులు అందించారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమలత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే...



**ఇల్లంతకుంట, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండల సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, మన తెలంగాణ రిపోర్టర్ మారుపాక అనిల్ కుమార్ కుమారుడు శ్రీవత్సవ రామ్ మొదటి జన్మదిన వేడుకల్లో మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు ,ఆరోగ్య ప్రదాత డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్కె సీడ్స్‌తో మిరప పంటకు అధిక దిగుబడులు



**నర్సంపేట, జనవరి 10(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మండలంలో ముత్యాలమ్మ తండా లో ఆర్కె సీడ్స్ వారి మిరప,ఆర్కె 226 రకం రైతు క్షేత్ర ప్రదర్శన వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని ముత్యాలమ్మ తండా గ్రామంలో రైతు జాటోత్ బాలాజీ అనే రైతు మిరప వ్యవసాయ క్షేత్రంలో రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి సుమారు 250 మంది రైతులతో పాటు డిస్ట్రిబ్యూటర్ లక్ష్మి ఏజెన్సీస్ ,ఆవుల కృష్ణ ,కంపెనీ ప్రతినిధి ఆర్ఎం నవీన్ కుమార్ ఠాగూర్ మరియు సేల్స్ ఆఫీసర్ సంతోష్ పాల్గొన్నారు. మిర్చి రైతును ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆర్కె సీడ్స్ కొత్త రకం ఆర్కె 226 విత్తనాలు ప్రతికూల వాతావరణాన్ని అధికమించి ముడత తెల్లగుల్లను తట్టుకొని రోగ నిరోధకశక్తి కలిగి కాయ పొడవుమించి. రంగు,కొమ్మ,ఎండని తట్టుకొని అధిక దిగబడులతో లాభాలనిచ్చే రకం అని తెలిపారు. అలాగే మిరప పంటల తెగుల్లను తట్టుకునే జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# జగదేవుపేట పాఠశాలలో ముందస్తు ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ప్రధానోపాధ్యాయులు తిరుకోవల్లూరు సురేంద్ర స్వామి



**వెల్గటూర్, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్పేట పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం ప్రధానోపాధ్యాయులు తిరుక్కోవలూరి సురేంద్ర స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు ముగ్గుల పోటీలు పిల్లల ఆటపాటలతో కేరింతలతో పాఠశాల ముందస్తు పండగ వాతావరణం నెలకొన్నది.కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎం.డి ముజాఫాద్ అలీ, రంగ రాధా కిషన్, కృష్ణవేణి, బొద్దుల చంద్రశేఖర్, బైరి శ్రీనివాస్, ఎన్ సుజాత క్యాతం నాగేశ్వరి శిరీష సత్యనారాయణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశాల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**గార్ల, జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించు కుంటున్న ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ కోరారు.స్దానిక తహసిల్దార్ కార్యాలయంకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆశ వర్కర్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆశ వర్కర్ లకు ఫిబ్రవరి బడ్జెట్ లో 18 వేల రూపాయలు ఫిక్సిడ్ వేతనాలు చెల్లించే విధంగా నిర్ణయం చేయాలని,ఉద్యోగ భద్రత,పి ఎఫ్, ఈ ఎస్ ఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యం.రమణ, మండల నాయకులు పి.రమాదేవి, నమ్మి,సుజాత, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**టేకుమట్ల, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకు మట్ల మండలం ఆశిరెడ్డి పల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జెట్టి మహేందర్ తండ్రి ఇటీవల మరణించగా దశ దిన కర్మలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. అదే విధంగా రామకిష్టా పూర్ (వి) గ్రామంలో టేకు మట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి సాంబ శివ రావు తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పోతన వెని ఐలయ్య , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి. తిరుపతి,నాయకులు ఆది రఘు, బందేల నరేష్,మారం లింగా రెడ్డి, ఉద్దమారి. మహేష్,పొన్నం. చేంద్రయ్య, గువ్వాడి లక్ష్మన్,మేకల రాజు. గ్రామ పార్టీ అధ్యక్షులు అచ్చే లచ్చయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

**టేకుమట్ల జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం అంకుశపూర్ గ్రామంలో ఈరోజు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం చేశారు అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని క్రీడాకారులు తమ యొక్క సామాగ్రిని తామే తెచ్చుకోవాల్సిందిగా మరియు వారి సామాగ్రికి వారే పూర్తి బాధ్యత వహించాల్సిందిగా తెలియజేస్తూ ఆటలో పరిమిత ఓవర్లు 10 ఉంటాయి ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఉంటుంది క్రికెట్ ఆటలో ఎంపైర్దే తుది నిర్ణయం ఈ నియమ నిబంధనలు పాటించవలసిందిగా క్రీడాకారులకు గమనిక ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండలం కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి నాయకులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు



# ఆశా వర్కర్ల ఆశలు వమ్ము చేయం...

- సమస్యల పరిష్కారానికి సర్కార్ సానుకూలత
- నిధుల లేమే జాప్యానికి కారణం
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..





**మానకొండూర్,జనవరి 10(పిసి డబ్ల్యూ న్యూస్):** గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం లో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్ ) లో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించిన సందర్భంగా ఆయన ఆశావర్కర్లతో మాట్లాడారు. ఆశావర్కర్లు ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయమైనవని, ముఖ్యంగా కరోనా సమయంలో అందించిన సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కూడా ఆశా వర్కర్ల తోడ్పాటు ఉందన్నారు. ఆశా వర్కర్ల సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందని, అందుకే వారి సమస్యల పరిష్కరం విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయమని ఆయన స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నిరాశాజనంగా ఉందని, ఈ కారణంగానే ఆశా వర్కర్ల సమస్యలను తీర్చడంలో కొంత జాప్యం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యేగానే కాకుండా ఒక డాక్టర్ ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిపూర్ణంగా తెలుసన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని, సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా ఆశావర్కర్లకు హామీ ఇచ్చారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశావర్కర్లకు 18,000 రూపాయల స్థిరమైన వేతనం ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యేకు అందించిన వినతిపత్రంలో ఆశావర్కర్లు కోరారు. అలాగే ఆశావర్కర్లకు పదోన్నతులు, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత,ప్రసూతి సెలవులు,పెండింగ్ బకాయిలు చెల్లింపు, ఆస్పత్రులలో రెస్ట్ రూం ఏర్పాటు వంటి తదితర సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు ఆ వినతిపత్రంలో ఎమ్మెల్యేను కోరారు. ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షు రాలు ఎన్.రజిత, ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి, రజిత, ఎ.రజిత, జ్యోతి,రమ, పద్మతో పాటు తిమ్మా పూర్, మానకొండూర్,గన్నేరువరం,బెజ్జంకి,ఇల్లంతకుంటమండలాలకుచెందినఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పిసిడబ్ల్యూ న్యూస్ నియోజకవర్గంలో ఒక బ్రాండ్: ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం, జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** నేటి సమకాలీన వార్త ఛానల్ కు మరియు పత్రికలలో పి సి డబ్ల్యూ న్యూస్ కు ప్రత్యేకమైన బ్రాండ్ ఉందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సహకార సంఘం కార్యాలయంలో బయ్యారం, గార్ల రిపోర్టర్ వల్లేపల్లి కపిల్ కుమార్ ఆధ్వర్యంలో పి సి డబ్ల్యూ న్యూస్ ఛానల్ 2025 వార్షిక క్యాలెండర్ ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో నిజమైన నికార్సైన వార్తలను ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలబడుతూ, మీడియా మరియు పత్రిక విలువలను కాపాడుతూ, ముందుకు వెళుతూ ముందు వరుసలో ఉందని, ప్రజా సమస్యలను నిర్భయంగా పాలకులకు అధికారులకు తెలిపి ఆ సమస్యల పరిష్కారానికి ఇలాంటి ఛానల్, పత్రిక నేటి సమాజానికి అవసరమని తెలిపారు.బయ్యారం, గార్ల సొసైటీ చైర్మన్లు మూల మధుకర్ రెడ్డి, వడ్లమూడి దుర్గ ప్రసాద్ , బయ్యారం,గార్ల సీఐ రవికుమార్, గార్ల ఎస్ఐ రజాక్, తిరుమల ప్రభాకర్ రెడ్డి,వెంకటపతి,సూరం సుధాకర్ రెడ్డి, నర్సయ్య, సంపత్, నాగరాజు, వీరస్వామి, మంగీలాల్,లక్ష్మి,ప్రెస్ క్లబ్ విలేకరులు సుమన్ రెడ్డి ఇంద్రారెడ్డి,వినయ్, తదితరులు ఉన్నారు.

# పార్టీ పరువు బజారుకి ఈడుస్తే ఎంతటి వారైనా సహించేది లేదు: ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం, జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేసే వారు ఉన్నారని,వారి మధ్య చిన్న, చిన్న అగాధాలను పార్టీకి అంటగట్ట వద్దని నాయకులకు, కార్యకర్తలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం ప్రెస్ క్లబ్ ప్రతినిదుల బృందానికి మండలంలో జరుగుతున్న దానిపై స్పష్టత ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బాలాజీ పేట గ్రామంలో డ్వాక్రాకు సంబంధించిన అక్రమాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, తప్పు ఎవరు చేసినా ప్రజలు క్షమించరని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేసే పార్టీ అని, కార్యకర్తలు, నాయకులు వర్గ,వైరు ధ్యాలతో గ్రూపులుగా ఏర్పడి పార్టీలో అగాధాలను సృష్టించవద్దని హితవు పలికారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఒకే వర్గం అని, అది ప్రజల వర్గం అని, ఎవరికి వారు గ్రూపులుగా ఏర్పడి ప్రెస్ మీట్ లు పెట్టి పత్రికలలో పలుచన కావద్దని హెచ్చరించారు. రాబోయే స్థానిక,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో అందరు కలిసి కట్టుగా పని చేసి పార్టీ గెలుపు కు సహకరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి,ప్రజల మన్నలను పొందిన వారికే పదవులు వర్తిస్తాయని అన్నారు.ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పార్టీ క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కల్గిన కార్యకర్తలు గా పేరు పొందాలని అన్నారు.

# కుల సంఘ భవనాలకు ఎమ్మెల్యే భూమిపూజ...





**అల్గునూరు,జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగర పురపాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూర్ గ్రామంలో 50లక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అల్గునూరు గ్రామస్తులకు ఇచ్చిచన హామీ మేరకు ఇప్పుడు బెస్త, ముదిరాజ్, కుమ్మరి., గౌడ,రజక , ఎరుకల, యాదవ కుల సంఘాల భవన నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఈ భవనాలు పూర్తయితే ఆయా కులాల వారికి అదనపు సౌకర్యాలు సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జ్ గోపు మల్లారెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు టి.రమేశ్, పార్టీ నాయకులు కాల్వ మల్లేశం, సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్





**వెల్గటూర్, జనవరి 10 (పిసిడబ్ల్యూన్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం రోజున ప్రభుత్వ వి.ప్ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎం.పీ గడ్డం వంశి కృష్ణ,రామగుండం శాసనసభ్యులు మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలసి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. ఉదయం 5 గంటలకు ఆలయ అర్చకులు వేద పండితుల మంత్రోచ్చారణలు,మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి వైకుంఠ ద్వారాలు తెరిచి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందని,ఆ దేవ దేవుడి ఆశీస్సులు,ధర్మపురి నియోజకవర్గ ప్రజానీకం పైన రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే విధంగా ఆ భగవంతుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఆలయ ఈ.వో శ్రీనివాస్, జగిత్యాల ప్రముఖ వైద్యులు డాక్టర్ గురువారెడ్డి దంపతులు, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు భక్తులు మహిళలు ఇతర జిల్లాల నుండి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అడ్లూరి ప్రముఖులకు జ్ఞాపికలను అందించారు. అర్చకులు ప్రసాద వితరణ చేసి ఆశీర్వదించారు.

# కష్టపడ్డోళ్లకు అవకాశాలు కల్పిస్తా...

- నమ్ముకున్నోళ్లకు వెన్నంటి ఉంటా
- కొత్త,పాత తారమత్యాలొద్దు
- కలిమితోనే బలిమి
- కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఉద్బోధ

**తిమ్మాపూర్, జనవరి 10 (పిసిడబ్ల్యు న్యూస్):** కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశాలు కల్పిస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్ లో మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ మానకొండూర్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం అప్పటి అధికార పార్టీ ఆగడాలు, దాడులు, నిర్బంధాలను తట్టుకొని పని చేసిన నాయకులు, కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానన్నారు.గత ఎన్నికల్లో కష్టపడ్డోళ్లకు, నమ్ముకొని నమ్మకంగా ఉన్నోళ్ల వెన్నంటి ఉంటానన్నారు. అలాంటి వారికే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు కల్పిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొత్తగా పార్టీలో చేరిన వారు కూడా తన గెలుపు కోసం శ్రమించారన్నారు. పార్టీలో అందరూ సమానమేనని, కొత్త, పాత తారతమ్యాలకు తావులేదని ఆయన స్పష్టం చేశారు. అందరూ కలిసి మెలిసి పని చేసినప్పుడు పార్టీ మరింత పటిష్టమవుతుందని ఆయన ఉద్బోధించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాది కాలంలోనే అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, ఆరు గ్యారెంటీల్లో అమలైన పథకాలను, సంక్రాంతి నుంచి అమలు కానున్న పథకాల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గాని, సంక్షేమ పథకాల గురించి కాని ప్రజలకు చెప్పుకోకపోవడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాలతోపాటు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రగతి పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీశ్రేణులదేనని ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, కాంగ్రెస్ ఉన్న పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రవీందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మామిడి అనిల్, బుడిగె కొండయ్య, పోలు రమేశ్,పోలు రాము,,ఎస్.కొండల్ రావు, నోముల అనిల్, కొత్త తిరుపతిరెడ్డి, బండారి రమేశ్, రెడ్డిగాని రాజు, బుదారపు శ్రీనివాస్, చెన్నబోయిన రవి, కొత్త రాజిరెడ్డి, కాల్వ మల్లయ్య, టి.రమేశ్, అట్ల అనిల్ కుమార్, కర్ర మణికంఠ, గొట్టెముక్కుల సంపత్, ఎండీ హసన్, తాజుద్దీన్, ఆశిక్ పాషా పాల్గొన్నారు.



# ఒక టీఎంసీ నీటిని విడుదల చేయాలి

- మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ముక్కోటి ఏకాదశి పర్వదినం రైతులకు ఒక శుభవార్త
- రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు



**వెల్గటూర్, జనవరి 10 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ రైతుల సాగుకు ఇబ్బంది కారణంగా ఇటీవల రైతులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రైతు సాగుకు ఎటువంటి ఇబ్బందులూ కలగకూడదనే ఉద్దేశ్యంతో శుక్రవారం హైదరాబాద్ వెళ్లి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తో కలిసి ప్రత్యేకంగా ఉత్తంతో సమావేశమై రైతుల పరిస్థితినీ వివరించి గోదావరిలో ఒక టిఎంసి నీటిని విడుదల చేయాలని కోరారు.అనంతరం సి.ఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూసదర్మాట్ వద్ద గేట్ల నిర్మాణం మరియు ఇతరత్రా కారణాల వల్ల గోదావరిలో నీరు లేక నది పై,లిఫ్ట్ లపైన ఆధారపడి పంటలు సాగు చేసుకునే రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ నెల 3 వ తేదిన రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని,అనంతరం ఈ నెల 8 వ తేదిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో సమావేశమై సాగు నీటి విడుదల పై చర్చించి గోదావరి లిఫ్ట్ పై ఆధారపడి సుమారు 12 వేల ఎకరాల ఆయకట్టు సాగు చేయడం జరుగుతుందని తెలపడం జరిగిందని,ఎప్పటికప్పుడు ఇట్టి సమస్యను సమీక్షిస్తూ ఇరిగేషన్ మంత్రి తో,ఇరిగేషన్ ఉన్నత అధికారులతో మాట్లాడటం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు జల సౌధలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో కలిసి సమావేశమవ్వడం జరిగిందని,మంత్రి గదీనిపై సానుకూలంగా స్పందించి ఈ రోజు సాయంత్రం నీటి విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,లిఫ్ట్ పై ఆధారపడి సాగు చేసుకునే రైతులకు ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఇది ఒక శుభవార్త లక్ష్మణ్ కుమార్ అన్నారు.గత బి.ఆర్.ఎస్ పాలకులు తలపున గోదావరి ఉన్న,మేడారం రిజర్వాయర్ ఉన్న ఇక్కటి ప్రాంత నీటిని సిరిసిల్ల, సిద్ధిపేటకు తరలించారు తప్ప రైతుల సాగు నీటి విషయంలో శాశ్వత పరిష్కారం చూపలేదని,రోళ్ళ వాగును 2016 లో 60 కోట్లతో ప్రారంభించి దాని అంచనా వ్యయాన్ని 140 కోట్లకు పెంచారు తప్ప దాని పూర్తి చేయలేదని,గత ప్రభుత్వంలో ఒక విప్ గా మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ మేడారం ద్వారా మన నీటిని హరీష్ రావు దోచుకెళ్తుంటే ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉన్నాడని,రోళ్ల వాగు పూర్తి చేయడానికి ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకరాలేక పోయారని,రంగధాముని చెరువు వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసి గొల్లపెల్లి, పేగడపెల్లి,వెల్గటూర్ గ్రామాలకు సాగు నీరు అందించే ప్రయత్నం చేయలేదని,గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ హయంలో రైతులకు చేసిన మేలు ఏమిటో చెప్పలని, రైతుల పై ఇప్పుడు కపటప్రేమ చూపిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరని,రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

## కాకతీయ కమ్మ సంఘం కార్యాలయం ప్రారంభం



**ఖానాపూరం, జనవరి 10(పీసీడబ్ల్యూ న్యూస్):** కాకతీయ కమ్మ సంఘం ఖానాపురం మరియు రామలింగయ్య పల్లె సహెూదరు లకు ఖానాపురం మండలం నందు నూతనంగా నిర్మించుకున్న టువంటి ఆఫీసు రూములను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వైకుంఠ ఏకాదశి రోజున ఆ దేవదేవుని ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని అధ్యక్షుని ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. అని కాకతీయ సంఘం వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మ సంఘ పూర్వ అధ్యక్షులతో అధ్యక్షుడు సభ్యులు ప్రతినిధులు పాల్గొని ప్రారంభించారు అన్నారు.

## అంగరంగ వైభవంగా గులాం అహ్మద్ హుస్సేన్ కుమారుడి వివాహ వేడుక...

- పెద్ద ఎత్తున హాజరైన ప్రముఖులు



**కరీంనగర్, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పెద్ద కుమారుడు ఇస్మాయిల్ హుస్సేన్ వివాహ వేడుక హైదరాబాద్ నగరంలో శంషాబాద్ మే ఫేర్ కన్వెన్షన్ లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. జుమా శుక్రవారం నమాజ్ అనంతరం రాష్ట్ర శాసనసభ పక్కనే గల మస్జిదే భాగే ఆమ్ షాహి మస్జిద్ లో నిఖా కార్యక్రమం జరిగింది. మౌలాన హస్సాన్ ఫారూఖీ నిఖా ఖుత్బా చదవగా, ఖాజీ సయ్యద్ షాకిర్ అలీ నిఖా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు మసిఉల్లాహ్ ఖాన్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత ముఖీత్ చందా, బిస్మిల్లా ట్రావెల్స్ అధినేత హబీబ్ ఖులి, ప్రముఖ న్యాయవాది కొండాడి సుధాకర్ రావు, ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ మొయిజోద్దీన్ ఖాద్రీ యూసఫ్, ఫసియుద్దీన్ ఖాలేద్, షాకిర్ నఖ్వి, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ జాయింట్ సెక్రెటరీ అతిఫ్ ఆతిన, కార్పొరేటర్ షర్ఫుద్దీన్, గౌస్ మొహియుద్దీన్, గాలిబొద్దీన్, అలిమోద్దీన్ ఖుర్రం, ఫహీం అన్వర్, సయ్యద్ ఉమర్, ముఫ్తి హరూన్ రషీద్, ముఫ్తి నోమాన్ రషీద్, జలీల్ అహ్మద్, నోమాన్, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం

- కొత్తవారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలి
- అప్రమత్తంగా ఉండాలంటున్న గార్ల, బయ్యారం సిఐ రవి కుమార్



**బయ్యారం,గార్ల జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు,ఊర్లకు వెళ్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గార్ల, బయ్యారం సిఐ రవి కుమార్ తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో, వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో మండల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా బయ్యారం పోలీస్ పోలీస్ స్టేషన్ నెంబర్ 24/7, 8712656973 కు సమాచారం ఇవ్వాలని సీఐ తెలిపారు.

## గుజిలితండా పాఠశాలను సందర్శించిన సీరోలు యంఇఓ ఇస్లావత్ లచ్చి రామ్ నాయక్



**సీరోల్, జనవరి10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 18న సీరోలు మండలం కొత్తూరు (సి)గ్రామ పంచాయతీ శివారు గుజిలితండా ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం అవుతున్నందున తండాకు వెళ్లి పాఠశాల భవనాన్ని సీరోలు విద్యాశాఖాధికారి ఇస్లావత్ లచ్చిరాం నాయక్ పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల తో అయన మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని వారిని కోరారు.దాంతో తల్లిదండ్రులు పాఠశాల ప్రారంభిస్తే పంపిస్తామని యంఇఒ కు తెలిపారు. సుమారు 15 మంది విద్యార్థులు తండాలో పాఠశాలకు రావడానికి సుముఖత వ్యక్తం చేశారు. సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావతు సిరి నాయక్.జాటోతు తులిస్యా. శ్రీను.కొంపెల్లి మల్లయ్య .దారావతు భద్రు.అంగన్ వాడి టీచర్ జాటోతు సరిత.అయా ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు





**చిట్యాల, జనవరి 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ప్రిన్సిపాల్,మేకల రమేష్, సమక్షంలో ఎన్,ఎస్,ఎస్, ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈ సంబరాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ముగ్గుల పోటీలు ఆటల పోటీలు వ్యాసరచన వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది మన హిందువుల పండుగ ఈ పండుగలో అనేక రకమైనటువంటి, తీపి వంటకాలు ముగ్గుల పోటీలు,గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు బసవన్నల సంబరాలు పతంగుల విన్యాసాలు, పిల్లల ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ యొక్క పండుగను పిల్లలు పెద్దలు అందరూ సంతోషంగా జరుపుకుంటారు అని అన్నారు అనంతరం, పోటీలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నీలం రవీందర్, సమీరా, వాణి, ఆయేషా, శివ, రాజు ,జోష్ణ, శ్రీలత,ప్రసన్న శ్రీకాంత్, ఎండి కలీం పాషా, రామస్వామి, వేల్పుల భాస్కర్, రాజేంద్రప్రసాద్, మోరేసాగర్, పుట్టరాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రైతులకు బోనస్ ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రా...

- నేలరోజులుగా రైతులకు అందని బోనస్:

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, జనవరి 10(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతు భరోసా ఎగవేతకు సన్నాలకు బోనస్ తో కుట్ర చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ,రైతూభరోసా,బోనస్ చెల్లించడంలో విఫలమైనా కాంగ్రెస్ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బోగస్ గా బోనస్..రైతుల నెత్తిన కుచ్చుటోపీ పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలకు బోనస్ అంటూ రైతులకు సున్నం పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఉమ్మడి జిల్లాలో చెల్లించని 85.24 కోట్ల రూపాయల బోనస్ డబ్బులు.33,958 మంది రైతులకు బోనస్ అందించకపోవడం కాంగ్రెస్ దిగజారుడుతనానికి నిదర్శనం రైతు రుణమాఫీలో మోసం,రైతు భరోసా ఎగవేత,బోనస్ బోగస్ గా మారింది.కాంగ్రెస్ పాలనలో రైతన్న బ్రతుకును ఆగం అవుతుంది.నెలరోజులుగా రైతులు బోనస్ కోసం పడిగాపులు కాస్తున్నా పట్టింపులేని కాంగ్రెస్.రేవంత్ రెడ్డి సర్కారుకు రాజకీయ కక్షసాదింపు చర్యలు,పేదోళ్ళ ఇండ్ల కూల్చివేతలపై ఉన్న శ్రద్ద రైతులపై లేదు.ఇచ్చిన మాట ప్రకారం బోనస్ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను ఆదుకోవడంలో విఫలమైంది . రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పి చివరకు కేవలం వారికి సన్న రకాలకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని వడ్లు కొనుగోలు చేసి నెల రోజులు గడిచిన రైతులకు ఇప్పటివరకు బోనస్ అందడం లేదు.యాసంగి పంటకాలం ప్రారంభమై రైతు వ్యవసాయం పనులు చేసుకుంటుంటే వారికి పెట్టుబడి సాయం కింద అందవలసిన రైతు భరోసా అనేక షరతులు విధించి రేపు మాపు అంటూ ఆలస్యం చేస్తూనారు. రైతులు వర్షాకాలం పండించిన పంటలను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లిస్తా అని చెప్పి రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి బోనస్ చెల్లించకుండా మోసం చేస్తుంది. యూరియా కొరతా,కరెంటు కోత,రైతుబారొసా,బోనస్ అందక రైతులను గోసపెడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం,వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.

## మన వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**హసన్‌పర్తి, జనవరి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ భద్రకాళి అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియ చేస్తూ మనవార్త రిపోర్టర్ కొడెపాక శ్రీకాంత్ నిర్వహిస్తున్న మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షాన ఉండి అందరికంటే ముందు ఉండాలని మన వార్త పత్రిక అని అన్నారు మనవార్త యజమాన్యానికి జిల్లా యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు సోదా కిరణ్, కొండపాక రఘు, నైమ్, కృష్ణ, వీరు, శ్రీకాంత్, నరేందర్ తదివరులు పాల్గొన్నారు.ద

## బిజెపి పార్టీ నూతన అధ్యక్షులు కౌన్సిల్ ఎన్నిక

- జిల్లా ప్రధాన కార్యదర్శి డా, గోగుల రాణా ప్రతాపరెడ్డి రెడ్డి

**నర్సంపేట, జనవరి 10(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజవర్గంలో సంఘటన పర్వ్ 2024 లో భాగంగా నూతనంగా ఎన్నికైన బిజేపి నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ మరియు ఖానాపురం మండల అధ్యక్షులు రాధరపు అశోక్ అలాగే నూతనంగా నియమించబడిన జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్ మరియు జల్లి మధు మర్యాదపూర్వకంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ని కలవడం జరిగింది. అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి వారికి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియచేయం జరిగింది.



## వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వారా దర్శనం...





**గంగాధర, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** గంగాధర మండలం ఒద్యారం గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం నుంచి వెంకటేశ్వర స్వామి దర్శనం ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి ప్రవీణ్, రమేష్, అశోక్, రాజు పాల్గొన్నారు.

# దళిత హెడ్మాస్టర్ రాములు పై సనాతన వాదుల దాడి. దేనికి సంకేతం? పౌర సమాజం ఎటువైపు వెళుతుంది? స్పందించాల్సిన బాధ్యత మనపై లేదా.

**రంగారెడ్డి జిల్లా,జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంబాలపల్లి రాములు (మాదిగ)పై బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు అయ్యప్పలను ముందు పెట్టి 23 డిసెంబర్ 2024 రోజున కులం పేరుతో దూషించి అవమానపరిచి దాడి చేసి, విద్యార్థి కాలు మొక్కించిన విషయంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం, తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాలు ఒక నిజ నిర్ధారణ బృందంగా ఏర్పడి డిసెంబర్ 31, 2024న ప్రభుత్వ హైస్కూల్లో రాములు సార్ నీ కలిసి పరామర్శించి జరిగిన ఘటన వివరాలు తెలుసుకోవడం జరిగింది.రాములు సార్ 2023 సెప్టెంబర్ 18న ట్రాన్స్ఫర్ పై తుక్కుగూడ హై స్కూల్ కి వచ్చాడు. ఈ స్కూల్లో బాల బాలికలు మొత్తం కలిపి 430 మంది పేద విద్యార్థులు ఉన్నారు. 8వ తరగతిలో ఏ బి సెక్షన్లు కలిపి 124 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే 21-12-2024న ఎనిమిదవ తరగతి ఏబి సెక్షన్ల విద్యార్థులను స్కూలు ఆవరణలోని చెట్ల కింద కూర్చోబెట్టి ఎక్కలు అందరినీ అడిగారు. ఆ వరుసలో ఉన్న అయ్యప్ప మాల దారి అయిన బానోతు అరుణ్ అనే విద్యార్థి ని కూడా రాములు సారు లెక్కలు అడిగారు. లేచి లెక్కలు చెప్పకపోవడంతో దగ్గరికి వెళ్లి వెనక్కి నుంచి లేపే క్రమంలో రాములు సార్ మోకాలు విద్యార్థి వీపుకు తగిలింది. అయినప్పటికీ ఆ విద్యార్థి లెక్కలు చెప్పలేదు. బెల్ కావడంతో విద్యార్థులు వెళ్లిపోయారనీ నిర్దిష్టంగా ఇది జరిగిందని రాములు సారు మాతో చెప్పారు. మరుసటి రోజు అనగా 23 డిసెంబర్ 2024న ఉదయం 11గంటల సమయంలో తుక్కుగూడ హై స్కూల్ కు బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు అయ్యప్పలను ముందు పెట్టుకొని ఒక గుంపుగా స్కూల్ కి చేరుకున్నారు. ఆ సమయంలో రాములు సార్ స్కూల్లో లేడు. ఆ గుంపు, స్కూలు టీచర్లతో దురుసుగా ప్రవర్తిస్తూ రాములు సార్ ను పిలిపియ్యండి లేకపోతే మీ అంతు చూస్తాం అంటూ బెదిరించారు.రాములు సార్ కు ఫోన్ చేసి స్కూల్ కు రమ్మని హెచ్చరించారు. విషయం తెలిసినప్పటికీ కొంత ఆందోళనతో స్కూల్ కి రాములు సార్ తో పాటు వార్డ్ కౌన్సిలర్ తో స్కూల్ కి చేరుకున్నారు. వచ్చి రాగానే సారు తో వాగ్వివాదం జరుపుతూనే కులం పేరుతో దూషిస్తూ దాడికి తెగబడ్డారు. ఆ స్వామిని పైకి లేపి లెక్కలు అడిగే సమయంలో సహజంగానే కాలు తగిలింది తప్ప అది ఉద్దేశపూర్వ పూరితంగా జరిగింది కాదని రాములు సార్ వివరణ ఇచ్చినప్పటికీ వినకుండా ఆ ఉన్మాద గుంపు తనపై దాడి చేశారన్నారు. ఇంక వినకుండా క్షమాపణ చెప్పమని ఆ విద్యార్థి కాళ్లు మొక్కమని అంతే కాకుండా అందరి కాళ్లు మొక్కించారని ఇదంతా నేను దళితుడని తెలుసుకొని కుట్రతోనే దాడి చేశారని, సంబంధిత వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం మీకు తెలిసింది కదా అని ఆవేదనతో చెప్పుకొచ్చారు.ఆ దాడి నుండి తేరుకున్న రాములు సార్, ఉపాధ్యాయుల సలహా మేరకు పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కానీ స్థానిక బజరంగ్దళ్ నాయకుల ఒత్తిడితో కేసు వాపస్ తీసుకున్నారు. ఉపాధ్యాయ సంఘాలు, సామాజిక సంఘాలు, పౌర సమాజం నుండి పెద్ద ఎత్తున మద్దతు రావడంతో




రాములు సార్ మరోసారి ఏసీపీ కి కంప్లైంట్ చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదయింది. కానీ నిందితులను అరెస్టు చేయలేదు. మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గారు 28న స్కూల్ నీ సందర్శించారు. ఇప్పటిదాకా ఈ విషయం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో, స్పందన లేదు. మొత్తంగా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధికారులు ఇంతటి ఘోరం జరిగినా కూడా పట్టించుకోలేదు. **అసలు రాములు సార్ చేసిన నేరం ఏమిటి ?...** పిల్లల్ని లెక్కలు అడగడం తప్పా, చదువుకునే వయసులో చదువుకోకుండా మాల వేసుకొని స్కూల్ కి రావడం తప్ప అంటే మాల ధరించాడు కనుక అబ్బాయి చదివినా చదవకపోయినా పట్టించుకోవద్దు లేదా దండించవద్దు అంటున్నారు. మాకు విద్యాబుద్ధులు జ్ఞానం కంటే ఈ మత విశ్వాసాలే ముఖ్యమని విద్యార్థుల్లో చొప్పించడం సరైనదేనా? పిల్లలు చదివి జ్ఞానం పొందకుండా వారు సామాజికంగా రాజకీయంగా ఎదగకుండా మాలలు వేసుకోమని ప్రోత్సహించడాన్ని మనం ఎట్లా అర్థం చేసుకోవాలి. పిల్లల్ని చదివించాలనేది తపన తప్ప ఓ టీచర్ కి విద్యార్థులపై వ్యతిరేకతలు ఉండవు. నిజంగా ఒకవేళ ఆ విద్యార్థికి అవమానము జరిగింది నిజమైతే ఆ అబ్బాయి తల్లిదండ్రులు వచ్చి ప్రధానోపాధ్యాయుని ప్రశ్నించాలి లేదా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోవాలి ఇవి ఏవి జరగలేదు. పైగా ఈ దాడిలో వారి ప్రమేయం కూడా లేదు, వారి పాత్ర లేదు. కేవలం కాలు తగలడంతో వారి మనోభావాలు దెబ్బతిన్నాయి అనే విశ్వాసం కంటే కూడా బలమైన కారణం దాడుల వెనక ఉంది. విద్యార్థులను శాస్త్రీయమైన హేతుబద్ధమైన జ్ఞానము నుండి దూరం చేయాలనే కుట్ర ఉన్నది. అంతేకాకుండా విద్యార్థి యువతలో లుంపెనిజాన్ని అభివృద్ధి చేయడానికి సనాతన వాదులు ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారు, దాడులకు తెగబడుతున్నారు.ఈ మొత్తం సంఘటనను మనం ఒకసారి పరిశీలిస్తే వాస్తవంగా రెండు సంవత్సరల కాలంగా తెలంగాణలో మనువాద శక్తులు దళితులపై, అంబేద్కర్ ఐడియాలజీ పై అంబేద్కరిస్టులపై హేతువాదులపై ప్రజాస్వామ్యవాదులపై దాడులకు తెగబడుతున్నారు. కోస్గి ప్రాంతంలో అంబేద్కర్ జ్ఞాన మహాసభలు వేలాది మందితో నిర్వహించిన సందర్భంగా ఆ జ్ఞాన మహాసభలకు అండదండలుగా ఉన్నాడని గుండుమల్ గ్రామానికి చెందిన బాలరాజు (దళిత) పై కుట్రపూరితంగా దాడి చేశారు. బోధన్ లో దళిత టీచర్ మల్లికార్జున్ పాఠ్య పుస్తకంలో సిలబస్ ప్రకారం ఉన్న సైన్స్ పాఠాన్ని విద్యార్థులకు చెబుతున్నాడని అది హిందూ మతానికి వ్యతిరేకంగా ఉందని ఆయన పై దాడి చేసి క్షమాపణలు చెప్పించారు. గత నెల క్రితం వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థి మాల వేసుకోవడం తో పరీక్షలపై దృష్టిని కేంద్రీకరించకపోవడం వల్ల తక్కువ మార్కులు వచ్చాయని, మాల తీసి మంచిగా చదువుకోమని టీచర్ సూచించడాన్ని సహించలేక ఆయనను దూషిస్తూ క్షమాపణలు చెప్పించారు. ఇప్పుడు ఏకంగా దళిత హెడ్మాస్టర్ పై దాడి చేసి విద్యార్థి కాళ్లు మొక్కించారు. ఒకవైపు గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ అంటే గురువు సాక్షాత్తు దేవుడితో సమానమని చెబుతూ మరోక వైపు గురువులతో కాలు ముగించుకోవడం గురువులపై దాడులకు తెగబడటాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.ఈ సంఘటనలన్నీ కూడా మనకు చెబుతున్నది ఏమిటంటే ప్రధానంగా దళితులను టార్గెట్ చేసుకొని విద్యావ్యవస్థ పైన ఆ పాఠ్య పుస్తకాల్లో ఉన్నటువంటి సైన్సు పైన, మహనీయుల యొక్క భావాల పైన దాడి చేస్తున్నారు.దళిత శ్రామిక పేద పిల్లలకు నిలయంగా మారిన ప్రభుత్వ విద్యా వ్యవస్థను ధ్వంసం చేయాలని కుట్ర కూడా ఇక్కడ దాగి ఉందని మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మనువాద శక్తులు అధికారాన్ని పొందడానికి దాడులు, హింసను మార్గంగా ఎంచుకున్నారు. ఎన్నికల సమయంలో మనమంతా హిందువులం గంగ సింధు బంధువులమంటూ ఉపన్యాసాలు దంచి కొడుతూ దళితుల ఓటు బ్యాంకు ను కొల్లగొడుతున్నారు. ఓట్ల వరకు ఓడ మల్లన్న ఓటు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్టు గుడి బడి దగ్గర మాత్రం మీరు అంటరాని వారు అని అవమానిస్తూ దాడులకు తెగబడడాన్ని దళిత సమాజం ఆలోచించాలి. ప్రభుత్వ ఉపాధ్యాయులు మహనీయుల త్యాగాలు, వారి కృషిని పోరాటాల చరిత్రను విద్యార్థులకు చెప్పవద్దు అనే కుట్రలో భాగంగా ఉపాధ్యాయులపై దాడులకు తెగబడుతున్నారు. అందుకనే కేంద్ర ప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో పాఠ్యప్రణాళికలో ఉన్న అనేక చరిత్ర పాఠ్యాంశాలను తొలగిస్తూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ NEPని తీసుకువచ్చి కుల వ్యవస్థను బలోపేతం చేసే పనికి పూనుకున్నారు. అందుకనే పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచి తమ ఆలోచనని తమ ఆదేశాలను కిందిస్థాయి కార్యకర్తలకు పంపారు. కనుకనే బిజెపి దాని అనుబంధ సంస్థలు ఈ పనికి పూనుకున్నాయి. ఇవన్నీ మనం అర్థం చేసుకోవాలి. ఒకవైపు సనాతన ధర్మం పేరుతో దళితులపైన విద్యా వ్యవస్థ పైన దాడులు చేస్తు మరొకవైపు మన సనాతన ధర్మం పైన ముస్లింలు క్రిస్టియన్లు దాడులకు తెగబడుతున్నారని అగ్రకులాలను పైకులాలను రెచ్చగొడుతూ హిందువులను హిందూ ఓటు బ్యాంకు ను సమీకరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఎత్తుగడను అమలు చేయడంలో భాగంగానే ఇదంతా జరుగుతున్నది. ఈ విషయాన్ని దళితులు, అణగారిన కులాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, బుద్ధి జీవులు, పౌర సమాజం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. - **నిజ నిర్ధారణ బృందం. గన్నారపు సరోజన, జే చక్రవర్తి , ఈరపాగ గోవిందు, తలారి నరేష్**

# భక్తిశ్రద్ధలతో ఘనంగా ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి వేడుకలు





**గంగాధర, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో సూర్య భగవానుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశి ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఏకాదశి అని పిలుస్తారు. పుష్య శుద్ధ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి లేదా వైకుంఠ ఏకాదశిగా వ్యవహరిస్తారు. శుక్రవారం ఈ సందర్భంగా గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామపంచాయతీ పరిధిలోగల పాత్తుకుంటపల్లి శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ వొడ్నాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆచార్యులు కూర్మాచలం పవన్ కుమార్ ఆచార్యులు, అలాగే గర్షకుర్తి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కల్వకోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వామివారులకు పంచామృతాలతో అభిషేకం, దీపారాధన, మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఉదయత్పూర్వం నుండి దేవాలయాలకు చేరుకొని ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం గుండా స్వామివారులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాద వితరణ గావించారు.



# అంకితభావంతో పనిచేసిన ఉద్యోగ ఉపాధ్యాయుల గ్రాట్యూటీ, కమ్యూటేషన్ల చెల్లింపులు ఎన్నడు

- క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదించిన కారుణ్య నియామక ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్
- 588 కారుణ్య నియామక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- ఉద్యోగ ఉపాధ్యాయుల పదవీ విరమణ పెంపు నిర్ణయం అశాస్త్రీయం
- కులగణనలో పాల్గొన్న -ఉపాధ్యాయుల రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి
- మధ్యాహ్న భోజన కార్మికుల భోజన బిల్లులు చెల్లించాలి

**కురవి, జనవరి10(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కురవి మండల కార్యకర్తల సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోదుగుల గూడెం నందు మండల శాఖ అధ్యక్షులు గుండ్ల. విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి. రమేష్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదించిన కారుణ్య నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి 588 మంది ఉద్యోగ ,ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. పదవీ విరమణ సందర్భంగా ఎన్నో ఆశలతో పదవీ విరమణ పొందిన ఉద్యోగ ,ఉపాధ్యాయులు పదవీ విరమణ ద్వారా వచ్చే సొమ్ముతో కుమార్తె వివాహం చేయాలని లేదా గృహ నిర్మాణం కోసం చేసిన అప్పులు చెల్లించాలని కలలుగన్న వారికి నిరాశే మిగిలిందని అట్టి డబ్బులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసు పెంపు అశాస్త్రీయమని ఆ విషయమై ప్రభుత్వం పునరా ఆలోచన చేసి నిరుద్యోగ యువకులకు న్యాయం చేయాలన్నారు. ఇటీవల కులగణన చేపట్టిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వారి బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. సిహెచ్ శ్రీనివాస్ ,జి .వెంకన్న, తోట. శ్రీరాములు, కేఎస్ఎస్. లత వి .ఇందిర, భాగ్యలక్ష్మి, విష్ణు, దార్ల .సునీల్, పి. సరిత, టి .కావ్య మరియు లక్ష్మా తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం..



**బయ్యారం, జనవరి 10, (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్ర ంలోని రామాలయం,శివాలయం, రామలింగేశ్వర ఆలయం తోపాటు మండలంలోని వివిధ వైష్ణవ,శివ ఇతర దేవత మూర్తుల గుళ్ళ వద్ద వైభవంగా ఉత్తర ద్వారా దర్శనం ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకించి రామాలయాలలో ఈ వైకుంఠ ద్వార దర్శనం ఘనంగా నిర్వహించారు. ఇది ఇలా ఉండగా మండల కేంద్రంలోని శివాలయంలో శివలింగానికి మూడు నిలువు నామాలతో అలంకరించారు. ఈ వైకుంఠ ఏకాదశి ఉదయం బ్రహ్మీ ముహూర్తంలో స్వామివార్లను భక్తులు భక్తి, శ్రద్ధలతో దర్శించుకున్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**తొర్రూరు ప్రతినిధి, జనవరి 10(పిసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్వతంత్ర టీవీ క్యాలెండర్ నీ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మరియు తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి పాటిమీద దేవాలయం ఆవరణలో క్యాలెండర్ ఆవిష్కరించారు.? అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర టీవీ యాజమాన్యానికి ,? సిబ్బందికి,? వీక్షకులకు మరియ్ను పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతి నిధులు, జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి విజేతలకు అదనపు కలెక్టర్ అభినందనలు



**మహబూబాబాద్, జనవరి10(పిసిడబ్ల్యూ న్యూస్):** జనవరి 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల, పోలేపల్లి సెజ్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయిన ఏకశిలా హై స్కూల్, మహబూబాబాద్ విద్యార్థి శ్రీకరన్ రెడ్డి జూనియర్స్ విభాగంలో, మరియు ఉపాధ్యాయ విభాగం లో డాక్టర్ వి. గురునాధరావు లను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అభినందించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో రాణించాలని, పేటెంట్స్ కూడా సాధించాలని ఆశభావం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జాతీయ స్థాయి లో కూడా మన జిల్లా కీర్తి పతకాన్ని ఎగురవేయాలని అన్నారు.ఈ సందర్భంగా సైన్స్ అధికారి అప్పారావు మాట్లాడుతూ జనవరి 21 నుండి 25 వరకు పుదుచ్చేరి లో జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**చిట్యాల, జనవరి 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థినులు అందమైన ముగ్గులు వేసి పాఠశాల ఆవరణను రంగులమయం చేశారు అలాగే హరిదాసుల వేషధారణలో అందరిని అలరించారు. పాఠశాలకు విచ్చేసిన ఎంఈఓ రఘుపతి సంక్రాంతి సంబరాల్లో పాల్గొని విద్యార్థులను ప్రశంసించారు వారు మాట్లాడుతూ ఈ యొక్క పండుగను పిల్లలు పెద్దలు అందరూ సంతోషంగా జరుపుకుంటారు అని అన్నారు ఈ పండుగలో గొబ్బెమ్మలు గంగిరెద్దులు విన్యాసాలు బసవన్నల సంబరాలు పతంగులు ఎగురవేయడం ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకుంటారని అన్నారు ఈ సంబరాల్లో కేజీబీవీ ప్రిన్సిపాల్ సుమలత మరియు ఉపాధ్యాయుని బృందం పాల్గొన్నారు

## నాపాక ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి





**చిట్యాల, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామం శ్రీ సర్వతోభద్ర నాపాక లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి వారి వెంట మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెకొల్ల రాజు నాయకులు బిరవోలు రాంరెడ్డి తొట్ల ఐలయ్య నందికొండ రాఘవరెడ్డి కసుపద సమ్మయ్య నక్క రాజు నుక రాజు మంద గోపి ఎల్లవెన ప్రభాకర్ పాకాల రమేష్ దొంతుల రాజేందర్ గుండు నగేష్ కైరిక రాజు కర్ణాజి చందు చిన్నాల వెంకన్న ఏలేటి రాజు తాటి పెల్లి శ్రీను ట్రిమ్స్ తిరుపతి పాల్గొన్నారు

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం



**జగిత్యాల, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వామి వివేకానంద జీవితము ఆయన ఉపన్యాసాలు విద్యార్థులకు యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని వాటిని అనుసరించి పలువురు జీవితంలో అభివృద్ధి సాధించినారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ గారు పేర్కొన్నారు స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ముందస్తుగా యువజన దినోత్సవం ఘనంగా జరిపారు. కళాశాల విద్యార్థులతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుజాత, అధ్యాపకులు ప్రమోద్ కుమార్, చంద్రయ్య, రహీం, వాసవి, రామచంద్రం, జమున పాల్గొన్నారు.

## జగిత్యాల గ్రామీణ మండలం తక్కలపల్లి అనంతారం గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం





**జగిత్యాల, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమా దంలో జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ కు చెందిన అరవింద్, బత్తుల సాయి అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు వంశీని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి. ఘటన స్థలానికి ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పి రఘు చందర్. రూరల్ పోలీసులు చేరుకొని ఘటన కు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు.

## గీతా కార్మికున్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన గౌడ కుల సంఘం అధ్యక్షుడు ముత్యం యకంబ్రం గౌడ్ ఇటీవల తాడిచెట్టి పై నుండి క్రింద పడి రెండు చేతులు విరుగగా.., ఈ విషయం తెలుసుకొని శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి అతన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# రోడ్డు సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన

- మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం సాయి రెడ్డి, వెంకట్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా,జనవరి10(పిసిడబ్ల్యూ న్యూస్):** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి స్కూల్ విద్యార్థులకు కు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్ట్రక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి,



అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన వైకుంఠ ఏకాదశి బందోబస్తు

- ధర్మపురిలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్



**జగిత్యాల, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జిల్లా ఉన్న వివిధ పుణ్యక్షేత్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.జిల్లాలో ఉన్న వివిధ పుణ్యక్షేత్రాలకి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే దర్శనం చేసుకోవడం జరిగిందని,వివిధ పుణ్యక్షేత్రంలో ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండ చూసిన పోలీస్ అధికారులు , క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషిని ఎస్పీ అభినందించారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ ప్రశాంత వాతావరణంలో పండగలను నిర్వహించడానికి పోలీస్ శాఖ తరపున కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు.ఈ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ లు, ఉదయ్ కుమార్, సతీష్, ఉమ సాగర్, శ్రీధర్ రెడ్డి ఉన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి: జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) 4 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1లక్షల 10 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంచాయతీ యూనియన్ క్యాలెండరును ఆవిష్కరించిన డీపీవో

**జగిత్యాల, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ అసోసియేషన్ యూనియన్ క్యాలెండరును జగిత్యాల జిల్లా కేంద్రంలోని డీపీవో కార్యాలయంలో డీపీవో సీఎచ్. మదన్ మోహన్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ-పంచాయతీ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లికొండ సంతోష్, గుమ్మడి రాజశేఖర్, ఈ-పంచాయతీ అసోసియేషన్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## మెట్టు రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శ్రీ మెట్టు కవ్వాన్స్ ట్రస్ట్ చైర్మన్ రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి దంపతులు















**హనుమకొండ ప్రతినిధి, జనవరి 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, ప్రతి ఒక్కరిపై ఆ వైకుంఠవాసుడి దివ్యాశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ శుక్రవారం కాజీపేట మడికొండ శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సహిత శ్రీ సీతా రామచంద్ర, అనంత పద్మ స్వామి వార్లను శ్రీ మెట్టు కవ్వాన్స్ ట్రస్ట్ చైర్మన్ రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి దంపతులు, కుటుంబ సభ్యులు ఆ దేవ దేవున్ని దర్శించుకొని, దేవాలయాలలో ప్రతేక్య పూజలు అభిషేకాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారామ ఆలయంలో పద్మనాభుడికి, వెంకటేశ్వర స్వామికి పూలతో ప్రత్యేక అభిషేకం చేశారు. శ్రీ మెట్టు కవాన్స్ ట్రస్ట్ చైర్మన్ మాడిశెట్టి డాక్టర్ రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి దంపతులకు అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలను అందజేసి ఆశీర్వచనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్టుగుట ఆలయ చైర్మన్ శ్రీ పైడిపాల రఘు చందర్, డైరెక్టర్లు, ఆలయ ఈవో శేషుభారతి, అర్చకులు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మెట్టు రామలింగేశ్వర కవాన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం శ్రీ మెట్టు కవాన్స్ ట్రస్ట్ చైర్మన్ మాడిశెట్టి రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి, కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొన్ని ఏండ్లుగా నిత్యన్నదానం ట్రస్ట్ భవన్ నిర్మించి ప్రతిరోజు అన్నదానం నిర్వహిస్తూ.. రాష్ట్రానికి జిల్లాకు ఆదర్శంగా నిలుస్తూ వస్తున్నారు. నిత్యన్నదానం నిర్వహిస్తున్న రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి దంపతులను ఈ సందర్భంగా భక్తులు కొనియాడారు.



# మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు, బంగారు భవిష్యత్తు దూరం కావద్దు



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి,10 జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** మై భారత్ – నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో ఈరోజు శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ కరీంనగర్ వారి ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ సహకారంతో మాదకద్రవ్యద్రవ్య వ్యసనం మరియు మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన , కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి శ్రీ అజయ్ కుమార్ యాదవ్, ఐఏఎస్, అసిస్టెంట్ కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన అనంతరం మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్నటువంటి సమస్య అని అందులో మన దేశం కూడా ఉందని ఇది చాలా ప్రమాదకరమైన అంశమని యువత దీనికి అట్రాక్టివ్ అవుతున్నారని తద్వారా తమ యొక్క భవిష్యత్తు పాడవుతుందని, నేటి యువత ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు, డ్రగ్స్ వినియోగంలో యువత శాతం ఎక్కువగా ఉందని అలాంటి వారితో దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చినటువంటి శ్రీ శ్రీనివాస్ ఎక్సైజ్ సూపరిండెంట్ కరీంనగర్ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకునే వారితో దూరంగా ఉండాలని, డ్రగ్స్ తీసుకునేటువంటి వారి యొక్క మానసిక స్థితి సరిగ్గా ఉండదని అలాంటప్పుడు వివిధ నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఎవరైనా వాడుతున్నట్లయితే మా యొక్క టోల్ ఫ్రీ 14446 నెంబర్ కు తెలియజేయాలని ఎక్సైజ్ సూపర్డెంట్ గారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే రామకృష్ణ ప్రిన్సిపాల్ ఎస్ ఆర్ ఆర్ గవర్నమెంట్ కాలేజ్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. నాగార్జున , ఏం వెంకట్ రాంబాబు జిల్లా యువజన అధికారి నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, కే నాగేశ్వరరావు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరీంనగర్, రాము సీఐ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కరీంనగర్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి బసవపత్రి రవీందర్ మరియు రిసోర్స్ పర్సన్స్ గా ఈ కార్యక్రమంలో ఏ. సంతోష్ కుమార్ అడ్వకేటు, సంపత్ కుమార్ డిస్టిక్ కో ఆర్డినేటర్ నషాముక్త భారత్ కరీంనగర్ గార్లు ప్రసంగించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్సిసి విద్యార్థులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు డ్రగ్స్ పై ప్రదర్శించిన స్కిట్స్ అందరిని ఆకర్షించినాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి కి సంబంధించిన ప్రోగ్రామ్ అధికారులు సంజీవ్ ఎన్సిసి కెప్టెన్. ఎన్ ఎస్ ఎస్ అధికారులు శ్రీనివాస్, అర్జున్, పి తిరుపతి, ఈ రాణి గార్లు ఈ క్రింది అంశాలపై ప్రసంగించడం జరిగింది.మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఈరోజు ఎదుర్కొంటున్నటువంటి వివిధ సమస్యల గూర్చి, నివారణ గూర్చి, వారి యొక్క వ్యక్తిగత అభివృద్ధి, గోలు రీచ్ కావడానికి సంబంధించిన అంశాల గూర్చి, యువత దురాలవాట్లను ఏ విధంగా మానుకోవాలో, అదేవిధంగా భవిష్యత్తులో అనుకున్నది సాధించాలంటే ఏ విధమైన అలవాట్లను కలిగి ఉండాలని, సమయం యొక్క ప్రాధాన్యత గూర్చి సమయాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో వివిధ రకాల ఎగ్జాంపుల్స్ తో వివరించడం జరిగింది. సందర్భంగా 100 మంది యువకులు ఎన్సిసి, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినీ విద్యార్థులు డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ అనంతరం వాల్ పోస్టర్స్ ను కూడా అతిథుల చేత విడుదల చేసారు.

# డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, 10జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రం మండల వనరుల కేంద్రంలో శుక్రవారం డిటిఎఫ్ క్యాలెండర్ ను మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు జడ్పిహెచ్ఎస్ గన్నేరువరం కె. రామయ్య చేతులమీదుగా డిటిఎఫ్ క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరాముల నరేందర్, ప్రధాన కార్యదర్శి బద్దం సురేందర్ రెడ్డి, డిటిఎఫ్ నాయకులు సాయి,శిరీష, మధు,బాలయ్య, లక్ష్మీరాజ్యం, లక్ష్మీనారాయణ, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రం మండల వనరుల కేంద్రంలో శుక్రవారం డిటిఎఫ్ క్యాలెండర్ ను మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు జడ్పిహెచ్ఎస్ గన్నేరువరం కె. రామయ్య చేతులమీదుగా డిటిఎఫ్ క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరాముల నరేందర్, ప్రధాన కార్యదర్శి బద్దం సురేందర్ రెడ్డి, డిటిఎఫ్ నాయకులు సాయి,శిరీష, మధు,బాలయ్య, లక్ష్మీరాజ్యం, లక్ష్మీనారాయణ, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**యాదాద్రి,10జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** తనపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్ చేశారు. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.? అని ప్రతి సవాల్ విసిరారు. యాదాద్రి జిల్లాలో బీర్ల అయిలయ్య పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు తన పేరు మార్చారని అన్నారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదని అన్నారు. తన బినామీలు ఎవరో నిరూపించాలని సవాల్ విసిరారు. 150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లలో ఒక్కటి ఉన్నా రాజీనామా చేస్తానని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ తప్పు చేసిందు కాబట్టే ప్రశ్నించానని అన్నారు. బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే పది రోజుల్లో నిరూపించాలి....బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో.. రెఫర్ చేస్తానని బీర్ల అయిలయ్య విమర్శించారు.



# పేదరిక నిర్మూలనపై న్యాయ న్యాయ విజ్ఞాన సదస్సు



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, 10జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ ఆధ్వర్యంలో మానకొండూరు మండలంలో డిఆర్ డి ఎ సెర్ప్ గ్రామ సంఘం సహాయకుల కు పేదరిక నిర్మూలన పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మహిళలు వివిధ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గృహింస నిరోధక చట్టం, మోటార్ వాహనాల చట్టం, మరియు తరచుగా జరుగుతున్న సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. పేదరిక నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలలోని లబ్ధిని పొందుటకు ఎటువంటి చట్టపరమైన సమస్యలు వచ్చినా కూడా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ను సంప్రదించవలసిందిగా కోరారు అలాగే ఎలాంటి న్యాయపరమైన సలహాకైనా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 ని సంప్రదించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా ఆదేశించారు, ఇట్టి కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు పాల్గొన్నారు.

## తప్పిపోయిన మతిస్థిమితం లేని యువకుడిని తల్లికి అప్పగించిన పరకాల పోలీసులు



**భూపాలపల్లి, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా SM కొత్తపల్లి గ్రామానికి చెందిన బిల్ల కంటి సుకోపాల, భర్త సంపత్ రావు అను మహిళ వారి యొక్క మతిస్థిమితం లేని కుమారుడు అయిన బిళ్ళ కంటి విన్ను అను అతనిని కరీంనగర్ లోని వికలాంగుల వసతి గృహం నుండి వారి స్వగ్రామమైన SM కొత్తపల్లి కి వెళ్ళుటకు గాను పరకాలలో బస్సు దిగి పరకాల నుండి SM కొత్తపల్లి వెళ్ళుటకు గాను బస్సు కోసం చూస్తుండగా మతిస్థిమితం లేని కుమారుడు కనపడుటలేదని అట్టి మహిళ ఏడ్చుకుంటూ పోలీస్ స్టేషన్కు వచ్చి పరకాల సీఐ క్రాంతి కుమార్ ని కలవగా.., CC కెమెరాలు చెక్ చేయమని CC కెమెరా ఇంచార్జ్ హెూంగార్డు సుధాకర్ ను ఆదేశించారు. సీఐ ఆదేశాల మేరకు CC కెమెరాలు చెక్ చేసి అట్టి వ్యక్తి వేరే బస్సు ఎక్కి వెళ్ళినది గమనించి, అట్టి బస్సు కండక్టర్ ను ఫోన్ ద్వారా తెలుసుకుని సదరు మతిస్థిమితం లేని వ్యక్తిని దొరకబట్టి అతని తల్లికి పరకాల సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో అప్పగించడం జరిగింది. బాధితురాలు ఆనందభాష్పాలతో పరకాల సీఐకి, పరకాల పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపినది. అతి తక్కువ సమయంలో మతిస్థిమితం లేని వ్యక్తిని, CC కెమెరాల సహకారంతో దొరకబట్టి తల్లికి అప్పగించినందుకు కానిస్టేబుల్ ఎస్. నాగరాజు హెూంగార్డ్ సుధాకర్ లను సీఐ వి క్రాంతి కుమార్ అభినందించారు.

# స్వదేశీ జగరన్ మేళ బ్రోచర్ విడుదల చేసిన బండి

- ఫిబ్రవరి 11 నుండి 16 వరకు..
- 2 లక్షల మందితో కరీంనగర్ లో స్వదేశీ మేళా
- 5 వేల మందితో భారీ ఎత్తున స్వదేశీ జాగరణ మంచ్ 'జాబ్ మేళా'
- స్వదేశీ ఉత్పత్తుల మార్కెటింగ్ పై అవగాహన
- స్వదేశీ మేళా గౌరవాధ్యక్షులుగా కేంద్ర మంత్రి బండి సంజయ్
- సంజయ్ చేతుల మీదుగా స్వదేశీ మేళా బ్రోచర్ ఆవిష్కరణ



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, 10జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):**స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో వచ్చే నెల 11 నుండి 16 వరకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో 'స్వదేశీ మేళా' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. 250కి పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ స్వదేశీ మేళా గౌరవాధ్యక్షులుగా, కన్వీనర్ గా చల్మెడ రాజేశ్వరరావు, కో కన్వీనర్లుగా గంప వెంకట్, కళ్లెం వాసుదేవరెడ్డి, తెలంగాణ కన్వీనర్ గా ముక్కా హరీష్ బాబు కొనసాగనున్నారు. ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా 'స్వదేశీ మేళా' బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముక్క హరీష్ బాబు, కల్లెం వాసుదేవ రెడ్డి, చీటి మాధవరావు, దామోదర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, డాక్టర్ పుల్లెల పవన్ కుమార్, రతీశ్ ముస్త్యాల, గంప సాయి క్రిష్ణ, డాక్టర్ అమర్ నాథ్, డాక్టర్ సతీష్ కుమార్, విజయ రఘురామరాజు, గోపీ క్రిష్ణ, నాగమల్ల వేణు మాధవ్, మునీందర్, మేచినేని దేవేందర్ రావు, లక్ష్మణ్ రావు, చీటి సంతోష్, పోగుల తిరుపతి, కేబీ శర్మ, కుమర్మరికుంట సుధాకర్, సీఏ వెన్నమ మల్లేశం, ముక్క ఆదిత్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... దాదాపు 2 లక్షల మంది నిర్వహించే స్వదేశీ మేళాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా పెద్ద ఎత్తున స్వదేశీ ఉత్పత్తులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా స్వదేశీ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించే స్థాయి నుండి సొంతంగా స్వదేశీ ఉత్పత్తులను తయారు చేస్తూ పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. ముక్కా హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ మేళాలో భాగంగా ఫిబ్రవరి 11న 5 వేల మందితో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. వందకుపైగా కంపెనీలు ఈ మేళాలో పాలుపంచుకుంటాయన్నారు. దీంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలుంటాయన్నారు. భారతీయత, సనాతన ధర్మంపైనా, సనాతన ధర్మం ఉట్టిపడేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అట్లాగే గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడానికి కబడ్డీ, ఖోఖో వంటి ఆటలను కూడా నిర్వహిస్తామన్నారు. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ....ప్రతిరోజు ఉదయం 10 నుండి 12.30 గంటల వరకు 3 వేల మందితో వివిధ అంశాలతో విద్యార్థులు, మహిళలు, టీచర్లు, ఉద్యోగులతో సెమినార్ నిర్వహిస్తామన్నారు.

## పద్మశాలి స్మశాన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామంలో జనరల్ నిధులు సుమారు రూ. 18 లక్షల రూపాయల నిధులతో పద్మశాలి స్మశాన వాటిక నిర్మాణ అభివృద్ధి పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో మరొక స్మశాన వాటిక లో సెంటర్ లైటింగ్‌కి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ జలగం అనిత – రంజిత్ రావు, డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగుల శ్రీనివాస్ రెడ్డి, స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత, ముగ్గురిపై కేసు నమోదు

### - గన్నేరువరం ఎస్ఐ తాండ్ర నరేష్



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, 10జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామ శివారులో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా 100 గ్రాముల గంజాయిని ముగ్గురు యువకులు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు.నేరస్తుల వివరాలు1) తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నోముల వివేక్,2) చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన నిమ్మకంటి శివ3) గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన కాట గణేష్ మొత్తం గంజాయి : ఈ చర్యలో 100 గ్రాముల గంజాయి రెండు బైకులు మూడు మొబైల్స్ స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తాండ్ర నరేష్ తెలిపారు.పోలీసుల హెచ్చరిక:గంజాయి వ్యాపారం పై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టం విరుద్ధంగా మాదకద్రవ్యాలు అమ్మిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై తాండ్ర నరేష్ హెచ్చరించారు.

## మానస దేవి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, 10జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట స్వయంభు శ్రీ మానసాదేవి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం దర్శనం సకల మానవాళికి భగవంతుడు కృప చేస్తాడని ఆలయ ప్రధాన అర్చకులు అమర్నాథ్ శర్మ తెలిపారు. శుక్రవారం ఆలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపూజ లు చేశారు. కోడెలను కట్టారు. హెూమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చెర్మన్ ఏలేటి చంద్ర రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

